నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

నల్లగొండ

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023

NALGONDA

పేజీలు PAGES : 12



భువనగిరి జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఆశీర్వాద సభ ఏర్పాట్లు

# టాప్ గేర్‌లో కారు




## 15న బీఆర్‌ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలు

**భువనగిరి నుంచి సీఎం కేసీఆర్ సమరశంఖం**

**16న అక్కడే బహిరంగసభ**

**26న మునుగోడులో, 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరులో..**

**31న హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండలో..**

**ఇప్పటికే 5 నియోజకవర్గాలకు ఎన్నికల ఇన్‌చార్జిల నియామకం**

**హోరెత్తనున్న ప్రచారం..**

**ప్రతి ఇంటినీ టచ్ చేసేలా ప్రణాళికలు**

ఎన్నికల షెడ్యూల్ వెలువడినా విపక్ష పార్టీలు అభ్యర్థులను తేల్చుకోలేకపోతుంటే భారత రాష్ట్ర సమితి టాప్ గేర్‌లో దూసుకుపోతున్నది. ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా పార్టీ అధినేత కేసీఆర్ పక్కా ప్రణాళికతో తనదైన శైలితో బీఆర్‌ఎస్‌ను ఎన్నికల కదనరంగంలో నడిపిస్తున్నారు. ఆగస్టు 21న ఉమ్మడి జిల్లాలోని సిట్టింగ్ ఎమ్మెల్యేలనే మరోసారి అభ్యర్థులుగా ప్రకటించి సమరానికి సై అన్నారు. ఇక పార్టీ అభ్యర్థులందరికీ ఆదివారం స్వయంగా సీఎం కేసీఆర్ బీ-ఫారాలు అందించనున్నారు. ఆ మర్నాడే తెలంగాణ ఉద్యమ గడ్డ భువనగిరి నుంచి సమరశంఖారాన్ని పూరించనున్నారు. తర్వాత ఈ నెలాఖరుకే మరో ఏడు నియోజకవర్గాల్లో సభలకు షెడ్యూల్ ప్రకటించారు. మరోవైపు పార్టీలో సమన్వయం కోసం ఐదు నియోజకవర్గాలకు ఎన్నికల ఇన్‌చార్జిలను సైతం ప్రకటించారు. ఇప్పటికే అభ్యర్థులంతా విస్తృతంగా ప్రజలతో మమేకం కాగా ఇక నుంచి నియోజకవర్గంలోని ప్రతి ఇంటినీ తట్టేలా, ప్రతి ఓటరును కలిసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. గ్రామగ్రామాన ప్రచారాన్ని హోరెత్తించడమే తరువాయి కానున్నది.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్13 (నమస్తే తెలంగాణ)*

మధ్య పేజీల్లో..

## ఎన్నికల విజయంలో కార్యకర్తల పాత్ర కీలకం



చిట్యాలలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, వేదికపై ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్.

**ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**సమష్టిగా పనిచేసి ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి**

**ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే చిరుమర్తి**

**చిట్యాలలో బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం**

IV

# పూల  పండుగొచ్చె..

**నేడు ఎంగిలిపూల బతుకమ్మ**

**తొమ్మిది రోజులు ఊరూవాడ సంబురాలు**

**ముందస్తుగా పలు విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**



సూర్యాపేటలోని జయ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయినులు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలు ఆటపాటలతో సంబురంగా చేసుకునే వేడుక. నేటి నుంచి తొమ్మిది రోజులపాటు వేడుకలు కనుల పండువగా సాగనున్నాయి. వాడవాడలా బతుకమ్మ పాటలు మార్మోగనున్నాయి. శనివారం ఎంగిలిపూల బతుకమ్మకు మహిళలు సిద్ధమయ్యారు. మార్కెట్లలో పూల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ సారి అధికారికంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం లేదు. శుక్రవారం పలు విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆటపాటలతో విద్యార్థినులు ఉత్సాహంగా గడిపారు.

*– రామగిరి/దేవరకొండ/మిర్యాలగూడ/నందికొండ/చిట్యాల, అక్టోబర్ 13*

మధ్య పేజీల్లో..

## సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘా

**తనిఖీలు ముమ్మరం చేయాలి**

**అక్రమ మద్యం, నగదు రవాణాపై దృష్టి పెట్టాలి**

**వాడపల్లి, టేల్‌పాండ్ చెక్‌పోస్టులను పరిశీలించిన కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్**

2

## అట్టహాసంగా గురుకుల స్పోర్ట్స్ మీట్

8 లో..

**భువనగిరిలో ప్రారంభమైన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పోటీలు**

భువనగిరి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శుక్రవారం 9వ రాష్ట్రస్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా ప్రారంభమైంది. యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ, జనగాం జిల్లాలకు చెందిన 13 గురుకుల పాఠశాలల క్రీడాకారులు 1,105 మంది హాజరయ్యారు. వాలీబాల్, కబడ్డీ, లాంగ్‌జంప్, హై జంప్, షార్ట్‌పుట్, అథ్లెటిక్స్, రన్నింగ్, ఖో ఖో పోటీలు జరుగనుండగా తొలిరోజు డీసీపీ రాజేశ్‌చంద్ర, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, గురుకుల విద్యాలయాల అధికారి రజిని ప్రారంభించారు. ఈ నెల 16 వరకు పోటీలు కొనసాగనుండగా విజేతలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నారు.

*– భువనగిరి అర్బన్, అక్టోబర్ 13*




క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న డీసీపీ రాజేశ్‌చంద్ర, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి తదితరులు